Telugu | తెలుగు

# Priority Primary Care Centres (ప్రాథమిక సంరక్షణ ప్రాధాన్యతా కేంద్రాలు)

## మీరు అత్యవసరంగా వైద్యుడిని చూడాలా?

Priority Primary Care Centres - PPCCs (ప్రాథమిక సంరక్షణ ప్రాధాన్యతా కేంద్రాలు - పి పి సి సిలు), గాయాలు లేదా అనారోగ్యంతో బాధపడుతున్న వారెవరికైనా అత్యవసర చికిత్స ఉచితంగా అందిస్తాయి.

ఆసుప్రతి అత్యవసర విభాగంలో కంటే త్వరగా అవసరమైన చికిత్సను పొందడానికి పి పి సి సి వైద్యులు మీకు సహాయం చేస్తారు.

వారు తేలికపాటి అంటువ్యాధులు, కొద్దిగా కాలిన గాయాలు, బెణుకులు లేదా విరిగిన ఎముకలు వంటి పరిస్థితులకు చికిత్స చేయవచ్చు. పి పి సి సి సేవల్లో వ్యాధి నిర్ణయ పరీక్షలు, ఎక్స్‌రేలు మరియు ఔషధ శాల ఉన్నాయి.

**మీకు తీవ్రమైన గాయం లేదా అనారోగ్యం ఉంటే, మూడు సున్నాలకి (000) ఫోను చేయండి. మీకు అత్యవసర సంరక్షణ అవసరం లేకపోతే, మీ సాధారణ వైద్యునితో సంప్రదించటానికి సమయము తీసుకోండి.**

పి పి సి సి సేవలు మెడికేర్ కార్డ్ వున్నా లేకున్నా అందరికీ ఉచితం.

పి పి సి సిలలో భాష్యకారులు అందుబాటులో ఉంటారు. అనువాద మరియు భాష్యకారుల సేవల సంస్థ టి ఐ ఎస్ నేషనల్ కొరకు 131 450 కి ఫోను చేయండి.

**వాటి ప్రదేశాలు మరియు మరింత సమాచారం కోసం బెటర్ హెల్త్ ఛానెల్‌ని సందర్శించండి:**
[betterhealth.vic.gov.au/priority-primary-care-centres](https://betterhealth.vic.gov.au/priority-primary-care-centres)

TIS TRANSLATING AND INTERPRETING SERVICE
phn VICTORIAN-TASMANIAN ALLIANCE
An Australian Government Initiative
VICTORIA State Government